మిధునరాశి ఫలితములు

ఈ రాశి వారికి గురుడు మే15 నుండి జన్మ రాశి యందు సువర్ణమూర్తి గా అశుభుడుగాను అక్టోబర్ 18 నుండి డిసెంబర్ 5  వరకు అతిచారము వలన కర్కాటక రాశి అయిన ద్వితీయంలో తామ్రమూర్తిగా అశుభుడుగా ఆపై వక్రించి వత్సరాంతం వరకు జన్మరాశి యందు లోహమూర్తిగా అశుభుడుగా సంచరించు చున్నాడు.

శ్లో॥ రాజకోపాయశోహాని రుద్రోగస్య విరోధకం

బుద్ధిభ్రంశో భాగ్యహానిర్భయం తనుగతే గురౌ ॥

గురువు జన్మ రాశి యందుండగా రాజదండనాది భయము, గౌరవహాని, చేయువృత్తి యందు చిక్కులు, బుద్ధిచాంచల్యము, ధననష్టము, ఆపదలు సంభవించ గలవు . ఇవియే కాక జన్మ గురువు వలన శుభ యోగములు కూడా కలవు.

శ్లో॥ వ్యాకులం శోకసంతాపః పాపముద్యోగ విఘ్నకం

కృష్యాది సర్వవిఘ్నంచ దశమస్థే భవేచ్ఛనౌ ॥

శని సంవత్సరమంతా దశమ స్థానమందు తామ్రమూర్తిగా సంచారం వలన విచారము, వివిధ రూపముల కష్టములు సంభవించును, పాపకార్యములు చేయుటయు, చేయు వృత్తి యందు చిక్కులును, సమస్త విషయములయందు వ్యతిరేక ఫలితములు కలుగును.  రాహుకేతువులు వరుసగా మే 18 నుండి సంవత్సరమంతా భాగ్య, తృతీయ స్థానములందు అనగా 9-3 స్థానాలలో లోహమూర్తులు గాను, రాహువు అశుభుడుగాను, కేతువు శుభుండుగాను సంచారం వలన పశు నష్టము, ధనధాన్య నష్టము, కార్యవిఘ్నములు, అపకీర్తియు, మనస్తాపము, సోదరులతో కలహం, వివిధ రూపముల కష్టములు కలుగును. ఈ రాశివారికి జన్మ గురుని సంచారంచేత ఆత్మ విశ్వాసం, ఉత్సాహం పెరుగుతుంది. క్రొత్త విషయాలను తెలుసుకొనుటకు ఉత్సుకత చూపిస్తారు. విద్యార్ధులు కొత్త విషయాలలో పట్టు సాధిస్తారు. అన్నీ రకాల వృత్తుల వారు ఆదాయాన్ని పెంచడానికి ప్రత్యేక పథకాలను అనుసరిస్తారు. ఉద్యోగస్తులకు పదోన్నతి లభించే అవకాశం ఉంది. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. పుత్ర సంతానం, జీవిత భాగస్వామి మరియు తండ్రి, పూర్వీకుల ఆస్తి మొదలైన విషయాలు అనుకూలము ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుంది. జన్మ గురుని సంచార ప్రవేశకాలంలో కొంతమేరకు అయోమయ మానసిక స్థితి నెలకొని ఉంటుంది. మీ స్వభావంలో సహనం మరింత స్థిరత్వాన్ని పెంచుతుంది. ఆర్థిక పరిస్థితి బలంగా ఉంటుంది. ఆదాయ మార్గాలు పెరిగే అవకాశం ఉంది, ఉద్యోగస్తులకు వృత్తి ఉద్యోగాల్లో గుర్తింపు లభిస్తుంది.

జన్మరాశిలో గురుడు సంచరించడం వల్ల ముఖ వర్చస్సు పెరిగి, ప్రత్యేకం ఆకర్షణ ఉంటుంది. వీరి వైవాహిక జీవితం ఆనందమయంగా ఉంటుంది. వ్యాపారంలో మంచి పురోగతికి అవకాశం ఉంటుంది. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. అక్టోబర్ మాసంలో ధన సంబంధ సమస్యలను అధిగమిస్తారు. డిసెంబర్ మాసంలో స్వల్పఆరోగ్య సమస్యలకు గురి అవుతారు. మిథునరాశి వారికి, శని భాగ్య, రాజ్యాధిపతి మార్చి నెలాఖరులో మీనరాశిలోనికి అనగా దశమ స్థానంలో శని సంచారం వలన మీ కోరికలు నెరవేరతాయి. పనులన్నీ విజయవంతమవుతాయి. దశమ స్థాన సంచార గతుడైన శని కృషి, పట్టుదల, మరియు సాధన మొదలగు అంశాలను ప్రభావితం చేస్తుంది. అధికారాన్నిస్తుంది.

ఖర్చులు తగ్గుతాయి. మిగతా గ్రహములైన రవి బుధ - శుక్ర - కుజులు శుభాశుభ మిశ్రమంగా సంచారం వలన ఉద్యోగస్తులు పై అధికారులకు అండగా ఉండి కట్టుబడి వుంటే మంచిది. ఉద్యోగాలలో వత్తిడి పెరుగును, పదోన్నతులు అనుకూల బదిలీలు కష్టం. ఒకింత ఓపికతో విధులలలు నిర్వర్తించాలి. మాట పట్టుదలకు పోరాదు. సంతానానికి వివాహాది శుభయోగములు. కుటుంబంతో ఆనందంగా గడపగల్గడం తండ్రి తరపు వారితో సంబంధ బాంధవ్యాలను పెంచుకోవడం మంచిది.

తృతీయ స్థానంలో కేతువు సంచారం అనుకూలంగా ఉంటుంది. ధైర్యం మరియు పరాక్రమం పెరుగుతుంది. మీరు ప్రతి పనిని పూర్తి నిజాయితీ మరియు కష్టపడి చేస్తారు. సమాజ సేవ మరియు ధార్మిక కార్యక్రమాలలో పాల్గొని ఆనందాన్ని అనుభవిస్తారు. గురు ధ్యాన శ్లోకాలను నిత్యం పఠిస్తూ, గురువారం ఒక కేజీ పావు శనగలు దానం చేస్తే కొంత ఉపశమనం కలుగుతుంది.  మొత్తం మీద ఈ రాశివారికి ఈ సంవత్సరం అంతా మిశ్రమ ఫలితం కలుగును. ఈ రాశి వారి అదృష్ట సంఖ్య 5.

నెలవారీ ఫలితములు

**2025 ఏప్రిల్** -  ఈ మాసంలో మీరు శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారు. ఆరోగ్య విషయంలో ఎటువంటి పెద్ద సమస్యలు ఎదురయ్యే అవకాశం లేదు. మీరు శారీరకంగా శక్తివంతంగా ఉండి కాలాన్ని , అధికారాన్ని సక్రమంగా ఉపయోగించు కోగలుగుతారు.

ఆర్థిక పరిస్థితి గణనీయంగా పెరుగుతుంది. మీకు సంపాదన పెరగడానికి మంచి అవకాశాలు కలుగుతాయి. ఈ సమయంలో మీరు ధనాన్ని సమృద్ధిగా సంపాదించవచ్చు. జ్ఞానం మరియు శ్రేయస్సు పెరుగుతాయి. మీరు వివిధ రంగాల్లో మీ తెలివితేటలు ప్రదర్శించగలుగుతారు. మీరు గణనీయమైన నిర్ణయాలు తీసుకోవడం తో పాటు  మరింత సాధన  చేయటం వలన విజయాలను సాధించవచ్చు. గురుసంచారం వల్ల ఈ మాసంలో మీరు జ్ఞానం, సంపద, మరియు శ్రేయస్సు పెంచుకునే అవకాశాలు కలుగుతాయి. ఈ సమయంలో మీరు మీ జీవితంలో ఎదగటానికి కావలసిన మార్గదర్శకత్వం పొందవచ్చు.

**2025 మే -** ఈ మాసంలో ధనలాభం కనిపిస్తుంది. మీరు మంచి ఆర్థిక ఒప్పందాలు లేదా ప్రాఫిట్ గ్రైన్ చేసే అవకాశం ఉంటుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది కానీ జాగ్రత్తగా వ్యయాలు నిర్వహించాలి. ఈ సమయంలో మీరు ఇతర దేశాలు లేక పుణ్యక్షేత్రాలు  సందర్శించే అవకాశం ఉండవచ్చు. ఈ ప్రయాణాలు వ్యక్తిగత లేదా వృత్తి పరమైన పరంగా శ్రేయస్సు తెచ్చే అవకాశం ఉంటాయి. కుటుంబ సభ్యులతో సరైన సమయాన్ని గడపడం ఈ మాసంలో కష్టం కావచ్చు. మీరు ప్రొఫెషనల్ లేదా వ్యక్తిగత కారణాల కోసం కుటుంబానికి దూరంగా ఉంటారు. అయినప్పటికీ, మీరు తాత్కాలిక అవరోధాలను అధిగమించి, కుటుంబం మరియు వృత్తి మధ్య సరైన సమతుల్యతను సాధించాలి. వృత్తి మరియు వ్యాపారాలు సంబంధించి కొన్ని ఆటంకాలు ఏర్పడవచ్చు. ఈ సమయంలో ఎదురైన సవాళ్లను మీరు ధైర్యంగా ఎదుర్కొంటారు. మీరు కొత్త మార్గాలను అన్వేషించాలి.

ప్రతిఫలాన్ని ఆశించకుండా మీరు ఇతరులకు సహాయం చేస్తారు. ఇది మీ సామాజిక బాధ్యతను చూపిస్తుంది. ఈ సమయంలో మీరు మార్గదర్శకత్వం మరియు దయతో ఇతరులకు సహాయ పడతారు . ఈ మాసంలో మీరు ధార్మిక కార్యాల కోసం మీ ధనాన్ని ఖర్చు చేస్తారు. ఇది పుణ్యకర్మ, పూజలు, లేదా ఆధ్యాత్మిక కార్యాలలో కావచ్చు.

**2025 జూన్** - ఈ మాసంలో మీరు పుణ్యక్షేత్రాల సందర్శనంకు ప్రాధాన్యం ఇస్తారు. స్నేహితులు, బంధువులతో కలిసి ఆధ్యాత్మిక పర్యటనలు చేస్తారు, ఇది మీ మనస్సును శాంతియుతంగా చేయడానికి సహాయపడుతుంది. దూర ప్రయాణాలు చేయడం కూడా ఈ మాసంలో భాగంగా ఉంటుంది. ఇది ముఖ్యంగా ఆధ్యాత్మిక లేదా ఆహ్లాదకరమైన ప్రదేశాలను సందర్శించడం లేదా పని సంబంధిత ప్రయాణాలు కావచ్చు. ఈ ప్రయాణాలు మీకు ప్రయోజనాత్మక అనుభవాలు తీసుకురావచ్చు. అనవసరపు ఖర్చులు పెరుగుతాయి . ఉద్యోగం పై శ్రద్ధ తగ్గవచ్చు. కొత్త వ్యాపార లేక ఉద్యోగ అవకాశాలను వాయిదా వేస్తారు .

**2025 జూలై** - మీరు పనిచేసే ప్రదేశంలో కొన్ని ఒడిదుడుకులను అనుభవించవచ్చు. కొన్ని ఉద్యోగ సంబంధిత మార్పులు లేదా ప్రాజెక్టు బదిలీకి అవకాశం వుంది . అయితే, ఇది మంచి అవకాశంగా కూడా మారవచ్చు. మీరు ఈ పరిణామాన్ని సానుకూలంగా తీసుకుని ముందుకు సాగడానికి సమయాన్ని జాగ్రత్తగా వాడాలి. ఈ మాసంలో ధనం ఖర్చు చేయడంలో జాగ్రత్త అవసరం. మీరు కొన్ని అనవసరమైన ఖర్చులను చేయవచ్చు. వాస్తవానికి, ప్రయోజనాలు లేకుండా ఖర్చు చేయడం జరుగవచ్చు. ఖర్చులను నియంత్రించడానికి స్వీయ నియమం పాటించాలి. ఈ సమయంలో మీరు ఇతరులను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తారు. ఇది వ్యక్తిగత, వృత్తి గత, లేదా సామాజిక రంగాలలో ఉండవచ్చు. మీరు మీ యొక్క పట్టుదల, నిబద్ధత లేదా ఇతరులు గమనించే ప్రత్యేకతను ప్రదర్శించవచ్చు.

**2025 ఆగష్టు - మీరు ఈ మాసంలో దూర ప్రయాణాలు చేయవచ్చు. విదేశాలలో వున్నవారు స్వదేశానికి వెళ్ళటం జరుగును. పవిత్ర నదుల్లో లేక సముద్ర స్నానం చేయడం జరగవచ్చు . పుణ్యక్షేత్రాలు సందర్శించడం మీకు శాంతి మరియు ధార్మిక ఆరోగ్యాన్ని తెస్తుంది. ఈ మాసంలో మీరు ఆర్థికంగా హెచ్చుతగ్గులు ఎదుర్కొనవచ్చు. మీ ఆర్థిక పరిస్థితి మిశ్రమంగా ఉండవచ్చు, కాబట్టి ఖర్చులు మరియు ఆదాయాలను సరిచేసి, జాగ్రత్తగా ఆర్థిక వ్యవహారాలు చేయడం ముఖ్యం. అనవసరమైన ఖర్చులను నివారించడానికి జాగ్రత్త తీసుకోండి.**

**2025 సెప్టెంబర్** - మీ తండ్రి ఆరోగ్యం ఈ మాసంలో కొంతమేరకు ఆందోళన కలిగించవచ్చు. ఆరోగ్య సమస్యలు ఎక్కువ అవుతుంటే, వైద్యుడిని సంప్రదించడం తప్పనిసరి అవుతుంది. ఆయా సమస్యలపై శ్రద్ధ వహించడం, చికిత్స తీసుకోవడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడే అవకాశం ఉంటుంది. స్త్రీలు అనారోగ్యం పాలవుతారు. షేర్ మార్కెట్ స్వల్పలాభాల నిస్తుంది. కుటుంబం, పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్త వహించండి.

**2025 అక్టోబర్** - మీరు ఈ కాలంలో సహోద్యోగుల మద్దతు పొందుతారు, ఇది మీ పని మీద శ్రద్ధ మరియు పనితీరు సజావు గా సాగించడానికి మద్ధతుగా ఉంటుంది. మీరు చేసే పని గురించి వారి నుండి మరింత ప్రోత్సాహం మరియు సహకారం ఉంటుంది. మీరు చేసే పనులపై మీ శ్రద్ధ మరియు సమర్థత పెరుగుతుంది. ఈ సమయంలో, మీరు చేసే పనిలో మరింత జాగ్రత్తగా ఉండటంతో విజయం సాధించవచ్చు. మీ కు మరియు మీ తోబుట్టువులుకు కొన్ని శారీరక సమస్యలు ఎదురవ్వవచ్చు . మీరు వాటిని పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తక్షణం తీసుకోవాలి. అలసత్వం చూపరాదు . పెద్ద సమస్యలుగా మారగలవు. ఆశించిన ఫలితాలు అందుకుంటారు. విద్యార్థులకు కొంత అనుకూల కాలం. చిరువ్యాపారులు లాభాలు పొందగలరు. షేర్ మార్కెట్ స్వల్పంగా లాభిస్తుంది.

**2025 నవంబర్** - ఈ మాసంలో మీరు ఆస్తి కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయి. ఏదైనా భవన, భూమి లేదా ఇతర స్థిరాస్తి కొనుగోలు విషయంలో కృతకృత్యులవుతారు. కార్మికులకు ఉద్యోగ ఉన్నతులు, ఆర్థిక లాభాలు, మార్పుల ద్వారా ఆర్థికప్రగతిని అందుకుంటారు. విద్యార్థులు స్వల్పశ్రమ చేత విజయం సాధిస్తారు, పోటీ పరీక్షలు విదేశీ విద్య, ఉద్యోగాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు అన్నిరంగాలలో అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగ పరమైన ప్రతి బంధకాలు తగ్గటం గమనించ వచ్చు. పని భారం తగ్గుతుంది.

**2025 డిసెంబర్** – విద్యార్థులకు అనుకూల సమయం. విద్యార్థులు అప్రమత్తంగా ఉండి పూర్తి కృషి పెట్టి, శ్రద్ధగా చదువుకొని పరీక్షల్లో విజయం సాధిస్తారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. స్వజన విరోధం కలుగును. చిరు వ్యాపారస్తులు జాగ్రత్తగా ఉండాలి. రాజకీయ నాయకులకు ప్రగతి ఉండదు. ఆరోపణలు ఎదుర్కోవలసి వస్తుంది. కార్మిక కర్షకులకు కృషికి తగ్గ ఫలితం రాదు. కార్మికులు ప్రమాదాలు కలగకుండా జాగ్రత్త పడాలి. కుటుంబ కలహాలు అనవసర ఖర్చులు, ఆదాయంకు మించి ఉంటాయి. ఆర్థిక క్రమశిక్షణ అవసరం. మీరు కష్ట పడి సాధించిన విజయాల కారణంగా మీ చుట్టూ ఉన్నవారితో ప్రశంసలు పొందవచ్చు.

**2026 జనవరి** - ఈ నెలలో మీరు ప్రమోషన్ లేదా ప్రతిష్ఠాత్మక పదవీ పొందే ప్రయత్నం చేస్తారు . మీరు చేసే పనిలో చూపించే శ్రద్ధ మరియు నిజాయితీ మీ అభివృద్ధికి దారితీస్తాయి. విద్యార్థులు అపజయాలను చవిచూస్తారు. రాజకీయ నాయకులకు గడ్డుకాలం షేర్ మార్కెట్ స్వల్పలాభాలనిస్తుంది. స్త్రీలు అన్ని రంగాలలోని వ్యాపారాలలో రాణించగలరు. ధరలు పెరిగి సామాన్యులు ఇబ్బంది పడతారు.

మీరు కొత్త ఆదాయ వనరులను కనుగొంటారు. కొత్త అవకాశాలు, పెట్టుబడులు లేదా వ్యాపార మార్గాలు ఆర్థికంగా నేరుగా ప్రయోజనాన్ని తీసుకువస్తాయి .

**2026 ఫిబ్రవరి** - మీరు సమస్యలను అధిగమించేందుకు అవసరమైన ధృఢత్వాన్ని కలిగి ఉంటారు. ఈ కాలంలో మీరు శారీరకంగా, మానసికంగా మరింత దృఢంగా ఉంటారు, తద్వారా మీరు ఎదుర్కొనే ప్రతి సవాలు అధిగమించడానికి విజయం సాధిస్తారు. వివాహంలో పాల్గొనటం లేక మహా పురుషుల కలయిక , లేదా ఇతర శుభ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉన్నత అవకాశాలు ఉంటాయి. సమాజంలో గౌరవం పొందే సమయం కూడా. ఈ నెలలో మీరు ఆదాయ మార్గాలను విస్తరించడానికి సమయాన్ని వినియోగిస్తారు. కొత్త వ్యాపారాలు, పెట్టుబడులు లేదా ఇతర ఆర్థిక అవకాశాల ద్వారా పెరిగిన ఆదాయం మీ జేబులోకి చేరుతుంది. మీరు మీ కుటుంబంతో, స్నేహితులతో మంచి సమయాన్ని గడుపుతూ జీవితాన్ని ఆస్వాదిస్తారు. మంచి ఫలితాలు పొందటానికి ఎక్కువ శ్రమించ వలసి వుంటుంది.

**2026 మార్చి** - ఈ నెలలో మీరు ముఖ్యంగా, శరీర సౌష్ఠవాన్ని పెంచుకునే దిశగా ఆలోచిస్తారు. మీ రూపం మెరుగు పడుతుంది ఆరోగ్యం మరియు శక్తి పెరుగుతాయి, ఇది ఇతరులపై మంచి ప్రభావం చూపించేలా చేస్తుంది. మెరుగైన వ్యక్తిత్వాన్ని ప్రదర్శించ గలుగుతారు. మీరు తెలివితేటలు మరియు నాయకత్వ లక్షణాలు మరింత పెంపొందించుకుంటారు. ఈ కాలంలో మీరు ఇతరులను ప్రభావితం చేసి, విజయాలకు నాయకత్వం వహిస్తారు. ఈ కాలంలో మీరు ఆర్థిక పరంగా ఉన్నతి పొందటానికి మంచి అవకాశాలను సలహాలు సూచనలు పొందుతారు . మీరు మీ వ్యాపారాలు, పెట్టుబడులు లేదా వ్యక్తిగత ఆర్థిక క్షేత్రాలలో సంస్కరణలు చేయగలుగుతారు.

రాజకీయ నాయకులకు వ్యతిరేక కాలం. షేర్ మార్కెట్లో లాభిస్తుంది. నిరుద్యోగులకు ఈ కాలం అంత ఆశాజనకంగా లేదు.

## పరిహారాలు

1. గురువు - శని - కుజ- బుధ గ్రహములకు వేదమంత్రం శాంతిజపం మరియు హోమం చేయించండి.

2. అరుణం పారాయణం చేయించండి లేక ప్రతి ఆదివారం వినండి.

3. రుద్రాభిషేకం మాస శివరాత్రి లేక ప్ర దోషం రోజున నెలకు ఒక మారు చేయించండి.

4. దక్షిణామూర్తి స్తోత్రం - 36 సార్లు పారాయణం చేయించండి. ఇది విద్యార్థులకు మాత్రమే .

5. శ్రీ సుదర్శన హోమం సంవత్సరంలో ఒక సారి చేయించండి.

6 . సుందరకాండము మంగళ వారం నాడు ఒకసారి పారాయణం చేయించండి లేక సంపూర్ణం గా వినండి .

7. విష్ణు సహస్ర నామ స్తోత్రం ఏకాదశి రోజు విధిగా పారాయణం చేయండి.

కుటుంబ అనారోగ్యం సంభవించినపుడు ఈ క్రింది మంత్రాన్ని 108 సార్లు జపం చేయండి.

"ఓం అచ్యుతానంద గోవిందవిష్ణో నారాయణామృత రోగాన్మేనాశయ ఆశశేషాన్ ఆసు ధన్వంతర్ హరే"

పంచాంగ కర్త : డా భువనగిరి మురళీ కృష్ణ శర్మ సిద్ధాంతి . నార్త్ కరోలినా . 3365176268.